www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 ఏప్రిల్ 2025

5

చిత్తూరు

అసాంఘిక కార్యకలాపాలపై

డ్రోన్ నిఘా..

- మోటార్ వెహికల్ యాక్ట్ అమలు తప్పనిసరి
- నేరసమీక్షలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అసాంఘిక కార్యకలాపాల అణచివేతకు డ్రోన్‌ల సహాయంతో నిఘా పెంచడం జరిగిందని, ఇప్పటికే సిబ్బందికి డ్రోన్ శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. శనివారం నిర్వహించిన నేరసమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేర పరిశోధన, శాంతి భద్రతల పరిరక్షణ, భారీ సమావేశాల్లో భద్రతా చర్యలు తీసుకోవడం వంటి విభిన్న దశల్లో డ్రోన్లు ఉపయోగపడుతాయని అన్నారు. ముఖ్యంగా పెద్దఎత్తున జరిగే సభలు, ర్యాలీలు, ట్రాఫిక్ కంట్రోల్, అటవీ ప్రాంతాల పర్యవేక్షణ, కల్తీ మద్య తయారీ స్థలాల గుర్తింపు వంటి విభాగాల్లో డ్రోన్‌లు సహాయపడతాయని, 3 రోజుల డ్రోన్ ట్రైనింగ్‌కి జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు వచ్చిన సిబ్బంది ట్రైనింగ్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ ట్రైనింగ్‌లో భాగంగా సిబ్బందికి డ్రోన్ ఉపయోగం, ఆపరేషన్ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, అత్యవసర సందర్భాల్లో డ్రోన్ వినియోగించే తీరుపై విశేషంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డ్రోన్లను సమర్థవంతంగా ఉపయోగించి ప్రజల రక్షణ కల్పించడమే కాకుండా నేరాల నిరోధంలో వాటి ప్రాధాన్యతను వివరించారు. రానున్న రోజుల్లో డ్రోన్ టెక్నాలజీని మరింత అభివృద్ధి చేసి విస్తృతంగా ఉపయోగించాలని సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సిఆర్‌పిసి కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్, రికార్డ్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశానిర్దేశాలు చేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇన్‌ఛార్జి అడ్మిన్ ఎస్ఆర్.రాజశేఖర్ రాజు, జిల్లాలోని సబ్ డివిజన్ డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ చందోలు

మార్కెట్ గేట్ ఫీజు వివరాలతో

హోర్డింగ్ ఏర్పాటు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మార్కెట్ గేట్ ఫీజులు అత్యధికంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలతో నగరపాలక సంస్థ స్పందించింది. మార్కెట్ గేట్ ఫీజు వసూలు వివరాలను తెలియజేస్తూ శనివారం చిత్తూరు ప్రధాన కూరగాయల మార్కెట్ సమీపంలో మార్కెట్ గేట్ ఫీజు వస్తువులు రుసుం ఎంతెంత వసూలు చేయాలనే వివరాలను తెలియజేస్తూ హోర్డింగును ఏర్పాటు చేసింది. దీనిపై కూరగాయల విక్రయదారులు, వీధుల్లో కూరగాయలు ఇతర వస్తువుల విక్రయదారులు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ నిర్ణయించిన ప్రకారం మాత్రమే మార్కెట్ గేట్ ఫీజు వసూలు చేసేలా చూడాలని కోరుతున్నారు.



మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్

పంట పొలాలపై జంట ఏనుగుల దాడి

- భయాందోళనలో రైతులు

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని రామాపురం తాండ గ్రామ శివారులలో రైతులు సాగు చేస్తున్న పంట పొలాలపై జంట ఏనుగులు దాడి చేసి నాశనం చేశాయి. శుక్రవారం రాత్రి గోవింద నాయక్ చెందిన వరి, రాగి పంటలను తిన్నంత తిని తొక్కి నాశనం చేయడమే కాక వ్యవసాయ డ్రిప్ పరికరాలను కూడా ధ్వంసం చేశాయి. గత ఆరు నెలలుగా ఏనుగులు బెడద లేకపోవడంతో స్థానిక రైతులు పంటలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. తమిళనాడు అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు రావడంతో రైతులు భయందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు ఏనుగులను పంట పొలాల వైపు చొరబడకుండా చర్యలు తీసుకొని, పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అంది ఇవ్వాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

రామకుప్పంలో ధ్వంసమైన వరి పైరు

పులిచెర్లలో ఏనుగులు తొక్కి నాశనం చేసిన పంట

రొంపిచర్ల : పులిచెర్ల మండలం దేవలంపేట పంచాయతీ పాళెం గ్రామసమీపంలో రైతు మురళికి చెందిన టమోటా పంటలను, టమోటా చెట్లకు అమర్చిన కర్రలను శుక్రవారం అర్ధరాత్రి ఏనుగు ధ్వంసం చేశాయి. పులిచెర్ల మండలంలో ఇటీవల కాలంలో ఏనుగులు పల్లెల్లోకి జొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి వేళల్లో పంటలపై గజదాడులు అటవాటుగా మారిపోతున్నాయి. అటవీ శాఖ అధికారులు నష్టం జరిగిన తరువాత పరిశీలించడం, రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడం పరిపాటిగా మారిపోయింది. పంటలు నష్టపోయిన బాధితులు పరిహారం ఇప్పించాలని, ఏనుగుల దాడులకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు వేడుకుంటున్నారు.

28న ఉద్యోగ మేళా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 28 తేదీన సోమవారం ఉదయం 10 గంటలకి జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించబడుతుందని, ప్రఖ్యాత ఎంఎన్‌సి కంపెనీలను ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని జిల్లా ఉపాధి అధికారి జి.పద్మజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ మేళాలో పాల్గొనదలచిన వారు స్పాన్‌సిక్స్ ఐటీ సొల్యూషన్స్, సుప్రజిత్ ఇంజనీరింగ్, టాటా ఎలక్ట్రానిక్స్, ట్రై జెన్ టేక్ ఐటి సొల్యూషన్స్, హోండా, ఫాక్స్ కాన్, మార్కెట్ సాఫ్ట్ డిప్లొమా, ఐటి, ఇంటర్ మీడియట్, డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. 19 నుండి 35 సంవత్సరాల మధ్య ఉన్న ఆసక్తి గల అభ్యర్థులు తమ కరికులమ్, సర్టిఫికేట్లతో సోమవారం ఉదయం 10 గంటలకి జిల్లా ఉపాధి కార్యాలయం, ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్, కొంగారెడ్డిపల్లి ఎస్టేట్‌లో నిర్వహించబడే ఉద్యోగ మేళాకు హాజరుకావాలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలి : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ కచ్చితంగా జరగాలని కమిషనర్ పి.నరసింహప్రసాద్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ, తడి, పొడి చెత్త సేకరణ, రవాణా, ప్లాస్టిక్ నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ అంశాలపై శనివారం శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు పర్యావరణ పారిశుధ్య కార్యదర్శులు, మేస్త్రీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ వందశాతం జరగాలన్నారు. ఇందుకోసం పక్కగా రూట్ మ్యాప్ రూపొందించి, పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వీధుల్లో ఎక్కడ చెత్త కనిపించరాదని అన్నారు. క్షేత్రస్థాయిలో చెత్త సేకరణ సమర్థవంతంగా చేయడం కోసం అదనపు వాహనాలను ఏర్పాటు చేశామని, అదనపు పుష్ కార్టులు అందుబాటులోకి తెస్తామన్నారు. చెత్త సేకరణ వాహనాలు ఏ సమయంలో ఏ వీధిలోకి వస్తాయని విషయంపై.. వాహనాలు వచ్చే నిర్దేశిత సమయాన్ని సూచించేలా సూచిక బోర్డులు, సంబంధిత కార్యదర్శి, మేస్త్రీల ఫోన్ నెంబర్లతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి సేకరించే వ్యర్థాలను తడి,పొడి రూపంలో సేకరించి, అలానే వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. తడి,పొడి వ్యర్థాల నిర్వహణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్ పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై సమీక్షిస్తున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

మాధవరెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన జడ్జి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మదనపల్లి సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అనుచరుడు మాధవరెడ్డికి చిత్తూరు సీఐడీ కోర్టు శుక్రవారం రాత్రి బెయిల్ మంజూరు చేసింది. గతేడాది జూలై 21వ తేదీ రాత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైళ్లు కాలిపోయాయి. వైసీపీ హయాంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిధిలో పెద్దిరెడ్డి, ఆయన అనుచరులు అనేక భూఅక్రమాలకు పాల్పడ్డారని, ప్రభుత్వం మారాక ఈ అక్రమాలు వెలుగులోకి రాకుండా చేసేందుకే ఫైళ్లను దహనం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇది అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ప్రభుత్వం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు బాధ్యత సీఐడీకి అప్పగించింది. ఫైళ్ల దహనం ఘటనలో కీలక సూత్రధారిగా భావిస్తున్న మాధవరెడ్డిని గురువారం చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండల పరిధిలోని ఫాంహౌసులో సీఐడీ అధికారులు అరెస్టు చేసి తిరుపతి తీసుకొచ్చారు. సీఐడీ కార్యాలయంలో డీఎస్పీ కొండయ్య, సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన్ను దాదాపు ఆరు గంటల పాటు విచారించారు. ఫైళ్ల దహనం వెనుక కీలక సూత్రధారి ఎవరని అడుగగా.. 'నాకు తెలియదు, నాకు సంబంధం లేదు' అని ఆయన జవాబిచ్చినట్లు తెలిసింది. అనంతరం మాధవరెడ్డిని రుయా ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించాక.. చిత్తూరు తరలించి సీఐడీ కోర్టులో హాజరుపరిచారు. మాధవరెడ్డి తరపున హైకోర్టు న్యాయవాది రాజేంద్ర, సీఐడీ తరపున ఏపీపీ ఉమాదేవి వాదనలు వినిపించారు. రిమాండ్ రిపోర్టు సరిగా లేదని, మార్పులుచేసి సమర్పించాలని న్యాయాధికారి షేక్ బాబాజాన్ ఆదేశించారు. దీంతో వారు రిమాండు రిపోర్టును తిరిగి సమర్పించారు. అనంతరం మాధవరెడ్డికి బెయిల్ ఇస్తూ న్యాయాధికారి ఆదేశాలిచ్చారు. సోమవారంలోగా లక్ష పూచీకత్తుతో రెండు ష్యూరిటీలు సమర్పించాలన్నారు.

మూగ జీవాల పాలిట ప్రాణదాతలుగా

పశువైద్యుల పాత క్రీలం

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన పశు వైద్య సంచాలకులు

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): పశు పోషకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణదాతలుగా జీవ వైవిధ్యంలో కీలకపాత్ర పోషించే పశువైద్యుల సేవలను గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం చిత్తూరులో గల పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో ప్రపంచ పశువైద్య దినోత్సవం కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి హాజరుకాగా జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఆరిఫ్, సహాయ సంచాలకులు డాక్టర్ సి.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ.. మానవాళికి ప్రత్యక్షంగానే ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళ సేవలను మననం చేసుకునేందుకు ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని జరుపుతున్నారనని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు సంవర్ధక శాఖలో విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పలువురు విశ్రాంత ఉద్యోగులు, అధికారులు హాజరై తాము సిబ్బందిగా ఉన్నప్పుడు విధి నిర్వహణలో తమ అనుభవాలను, తమ పాత జ్ఞాపకాలను ప్రస్తుత సిబ్బందికి వివరించారు. పదవీ విరమణ పొందిన విశ్రాంత చిత్తూరు సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం.ప్రభాకర్, సిడిఓ డాక్టర్ వై.ఉపేంద్ర వర్మ, ఎ.డి.డి.యల్ డాక్టర్ జి.పద్మావతి, పశుపోషకులు డాక్టర్ మదుసూదనరెడ్డి, బాలాజీ హేచరీస్ నిర్వాహకులు ప్రణీత్ కుమార్, నెక్ సంస్థ విశ్రాంత చైర్మన్ రమేష్ బాబు, నెక్ సంస్థ ప్రస్తుత చైర్మన్ బి.శ్రీనివాసులు నాయుడు, వెటర్నరీ ఫార్మా రంగానికి ప్రతినిధులుగా డాక్టర్ రాంప్రసాద్, యంఎస్డీ అనిమల్ హెల్త్ తరపున, విర్భాక్ అనిమల్ హెల్త్ తరపున ఎం.తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ మంజూరుకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో జీవోఎంఎస్ నెంబర్ 20 తేదీ 4.2.2025ని అనుసరించి ప్రజలకు సులభతరంగా స్వీయధృవీకరణ అంగీకార పత్రం సమర్పించి, భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయుట కొరకు లైసెన్సు టెక్నికల్ సర్వేయర్ / లైసెన్సు స్ట్రక్చరల్ ద్వారా ఇంజనీర్‌గా లైసెన్సు కొత్తగా పొందుటకు గాను ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు (ఐటిఐ సివిల్, డిప్లమో సివిల్, బీటెక్ సివిల్) వారు చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంకు నేరుగా గానీ లేదా ఏపిఓబిపిఎస్/ఏపిడిపిఎంస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవలసినదిగా చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా కోరడమైనది.

ఆరోగ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలి

డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధారాణి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి.సుధారాణి చిత్తూరు నియోజకవర్గ స్థాయిలోని 3 పిహెచ్‌సిలు,7 అర్బన్ పిహెచ్‌సిలలోని డాక్టర్లు, సూపర్వైజర్లతో అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై శనివారం సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ మాత శిశు మరణాలు సంభవించకుండా ఉండాలంటే గర్భస్థ సమయం నుంచి అందించాల్సిన సేవలు, చికిత్స అందించినట్లు అయితే మరణాలు లేకుండా చూడొచ్చు అని తెలిపారు. మాతా శిశు మరణాలకు కారణాలను లోపాలను వెతికి నివృత్తి చేసి మరణాలను నివారించాలన్నారు. కాన్పులన్నీ తప్పనిసరిగా పిహెచ్సి, సిహెచ్సిలో చేయాలని హైరిస్క్ కేసులు మాత్రం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పులు చాలా తక్కువ ఉండాలని తెలిపారు. ఆర్‌సిహెచ్, ఐడికి అభ ఐడి తప్పనిసరిగా 100శాతం లింక్ చేయాలన్నారు. ఏలాంటి షార్ట్‌ఫాల్ ఉండకూడదని తెలిపారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ మరణాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. వేసవిలో వడదెబ్బ, వడగాల్పులపై ముందస్తు జాగ్రత్తలను విపులంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఓఆర్ఎస్ ద్రావణం ఎలా తయారు చేసుకోవాలనే దానిపై ప్రజలకు చేసి చూపించాలన్నారు. ఓఆర్ఎస్ విరివిగా సప్లై చేయాలన్నారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను యాప్‌లో వంద శాతం ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి 3వ శనివారం తప్పనిసరిగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రవీణ, అనూష, అనిల్ కుమార్, గిరి, డిఎంఒ వేణుగోపాల్, అనిల్ కుమార్, శ్రీవాణి, కేటి.ప్రసాద్, పిహెచ్‌సి డాక్టర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షిస్తున్న డిఎం అండ్ హెచ్ఓ

కిశోర బాలికల భద్రతే.. దేశ భద్రత..

జిల్లాస్థాయి శిక్షణలో పీడీ వెంకటేశ్వరి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కిశోర బాలికల భద్రతే దేశ భద్రత అని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.వెంకటేశ్వరీ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో శనివారం జిల్లా స్థాయి కిశోర వికాసం– సమ్మర్ స్పెషల్ కార్యాచరణపై మండల స్థాయి నోడల్ ఆఫీసర్లకు మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ, కిశోర బాలికల సాధికారతలో భాగంగా వేసవి సెలవుల్లో రాష్ట్ర ప్రభుత్వంచే రూపొందించబడిన ప్రత్యేక క్యాలెండర్ విడుదల చేస్తూ గ్రామాలలో వారికోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడానికి శనివారం మండలస్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. బాల్యవివాహాలను నివారించడానికి అన్ని శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని, కిశోర బాలికల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడదామని పిలుపునిచ్చారు. కిశోరి వికాసం కార్యక్రమం బాలికల సాధికారతకు, వారి జీవితాలను మెరుగుపరచడానికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు.

సమావేవంలో మాట్లాడుతున్న పీడీ వెంకటేశ్వరి

ఈ కేవైసీ లేకుంటే బియ్యం కట్

- ఈనెల 30 వరకు అవకాశం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

జిల్లాలోని ప్రతి బియ్యం కార్డుదారుడు కచ్చితంగా ఈ కేవైసీ చేసుకోవాలనే ఆదేశాలతో రెండు నెలలుగా జిల్లాలోని 5.36లక్షల తెల్ల కార్డుదారులు చౌక దుకాణాల వైపు పరుగులు పెడుతున్నారు. ఈనెల 30వ తేదీ లోపుగా బియ్యం కార్డు లబ్ధిదారులు కచ్చితంగా ఈ కేవైసీ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలతో చౌక దుకాణాల డీలర్లు లబ్ధిదారుల వేలిముద్రలను సేకరిస్తూ ఈ కేవైసీ చేపట్టారు. గత నెల మార్చి 31వ తేదీ వరకే ఈ కేవైసీ చేసుకునే గడువును జిల్లాలో అనేక మంది తెల్ల కార్డుదారులు ఈ కేవైసీ చేసుకొని కారణంగా ఈనెల 30వ తేదీ వరకు పొడిగించింది. చిత్తూరు జిల్లాలో 1,379 చౌక దుకాణాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 5.36 లక్షల తెల్లకార్డులు ఉన్నాయి. 16.70 లక్షల మంది తెల్ల కార్డు లబ్ధిదారులు ఉన్నారు. ప్రస్తుతానికి 90 శాతం ఈ కేవైసీ పూర్తయినట్లు సమాచారం. లబ్ధిదారులకు ఈ కేవైసీ కష్టాలు తప్పడం లేదు వృద్ధులు, చిన్నపిల్లల వేలిముద్రలు నమోదు కాకపోవడంతో సచివాలయాలకు పంపుతున్నారు. సచివాలయాల్లో సమయానికి సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో బియ్యం కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈనెల 30వ తేదీ లోపుగా ఈ కేవైసీ చేసుకోకుంటే బియ్యం కోత తప్పేలా లేదు. ఒక బియ్యం కార్డులో ఐదు మంది లబ్ధిదారులు ఉంటే ఇద్దరు ఈకేవైసీ చేసుకొని పక్షంలో 10 కేజీల బియ్యం కోత విధిస్తారు. ఈ కేవైసీ కోసం గడువు పెంచడంతోపాటు బియ్యం కోతను ఆపాలని బియ్యం కార్డు లబ్ధదారులు కోరుతున్నారు.

ప్రజాదృష్టి

ప్రభుత్వ పథకాలను మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే థామస్

ఖాజీ కార్యాలయం ప్రారంభం

నూతన ఖాజీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే థామస్

ప్రజాశక్తి- కార్వేటినగరం, వెదురుకుప్పం: కార్వేటినగరం పట్టణం సంపత్ వీధిలో ప్రభుత్వ సర్ ఖాజీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసన సభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో కార్వేటినగరం మండలం, ఆవుల కొండ గ్రామంలో ఉర్దూ షాదీ మహల్ నిర్మించి ఇస్తానాని తెలియజేశారు. ముస్లిం మైనారిటీలకు ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానని తెలిపారు. విద్య అభ్యసించడం ద్వారా కుల, మత, వర్గ భేదాలను విస్మరించి నైతిక విలువలు పాటిస్తూ ఉత్తమ పౌరులుగా రాణించవచ్చని హిత బోధ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్ ఖాజీగా నియమితులైన షేక్ జాఫర్ అలీ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు ముస్లిం నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వెల్పర్ చిన్నారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ గౌస్, మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జనార్దన్ రాజు, జిల్లా స్పోక్ పర్సన్ అక్కల తిరుమల నాథ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, రవియాదవ్, వాసుదేవ రెడ్డి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతుకు నోచుకోని బోరు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

చిత్తూరు నగరపాలక సంస్థ ఎనిమిదవ డివిజన్ వెంగళరావు కాలనీలో పారిశుధ్య కార్మికులు అత్యధికంగా నివాసం ఉంటున్నారు. ఈ ప్రాంతంలోని మున్సిపల్ బోరు నెలరోజులుగా మరమ్మతుకు గురికావడంతో నీటి కోసం ఇక్కడి పారిశుధ్య కార్మికులు నానాయాతన పడాల్సి వస్తోంది. ఉదయం నుండి పారిశుధ్య పనులు చేసిన తాము సాయంత్రానికి స్నానం చేసే పరిస్థితి కూడా లేదని పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు మరమ్మతు గురైన బోరును రిపేరు చేసి తమకు నీటి సరఫరా అందించాలని కోరుతున్నారు.

ఉచిత టైలరింగ్ శిక్షణను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే థామస్

ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం: మండల వెలుగు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణను రాష్ట్ర వివ్, నియోజకవర్గ ఎమ్మెల్యే వివిఎం డాక్టర్ థామస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన మురళి, డిప్యూటీ తహశీల్దారు రవీంద్రబాబు, ఏపిఎం రోజా, ఏపీవో లలిత, నాయకులు రాజశేఖర్ నాయుడు, మోహన్ నాయుడు, హిమాచలపతి రెడ్డి, బాలాజీ నాయుడు, పైనేని మురళి, హేమాద్రి యాదవ్, చందు, చార్లెస్, గుండయ్య, కేయ రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

30న పట్టుబడ్డ వాహనాల వేలం

ప్రజాశక్తి- పలమనేరు: వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను చిత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ క్రిష్ణకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, పలమనేరులో ఈ నెల 30వ తేదీ వేలం వేయనున్నట్లు పలమనేరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ భాగ్యలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనాలనుకున్న వారు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పలమనేరులో ఈ నెల 30వ తేదీ ఉదయం 10గంటలకు సంబంధిత రుసుం చెల్లించి వేలంలో పాల్గొన వచ్చని ఆ శాఖాధికారులు తెలిపారు.

ఎన్నికైన వారికి పత్రాలు అందిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: ఆలపల్లి లక్కనపల్లిలో నిర్వహించిన టిడిపి సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవ మయ్యాయని ఆ పార్టీ నాయకులు తెలిపారు. బైరెడ్డిపల్లి మండలం ఆలపల్లి పంచాయతీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా జయరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తమ్మాన్నా ఎన్నికయ్యారు. మండలం లక్కనపల్లి పంచాయతీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మంజునాథ్, ప్రధాన కార్యదర్శిగా ఉమా శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి దుశ్శాలువా కప్పి పూలమాలవేసి కృతజ్ఞతలు తెలిపినట్లు మండల టిడిపి మాజీ జెడ్పిటిసి రాధా కిషోర్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి శనివారం ఒక ప్రకటనలోతెలిపారు.

క్రీడల పోటీల్లో విజయం సాధించిని జట్టు

క్రీడాకారులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: క్రీడాకారుల క్రీడల్లో రాణిం చాలని ప్రధానో పాధ్యా యులు రాజేంద్ర అన్నారు శనివారం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోకో, క్రీడా కారు లకు దుస్తులు పంపిణీ కార్యక్రమం జిల్లా కోచ్ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటారని అందించే ప్రభుత్వం అందించే క్రీడలు రిజర్వేషన్లు ఎంపిక కావచ్చని అన్నారు గతంలో పుత్తూరులో రాష్ట్ర క్రీడలు ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జాతీయ క్రీడలకు ఢిల్లీలో జరిగే ఎంపికైనట్టు తెలిపారు మాజీ కిడాకారుడు దావత్ ఖాన్ కోకో క్రీడాకారులకు పదివేల రూపాయలు విలువచేసే బూట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు ముత్తు, రాజేష్, మధు, దేవేంద్ర పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ సద్వినియోగం చేసుకోండి

గ్రంథాలయ అధికారి శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: వేసవి శిక్షణ తరగతులను చేసుకోవాలని గ్రంథాలయ అధికారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రంథాలయంలో రాష్ట్ర ప్రభుత్వ పౌర గ్రంథాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు విద్యార్థులకు కథలు, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్ , చెస్, క్యారమ్స్, జీకే, పేపర్ క్రాఫ్ట్, క్విజ్ మొదలైన అంశాలపై విద్యార్థులకు నైపుణ్యం కలిగిన వ్యక్తుల ద్వారా శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసుకురావడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. గ్రంథాలయాలలోని వివిధ రకాల పుస్తకాల విజ్ఞానాన్ని ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు, నిరుద్యోగులు, పాఠకులు శిక్షణను ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ శిక్షణ తరగతులకు విచ్చేసి వాటి ద్వారా ప్రయోజనం పొందాలని ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీఎంను కలిసిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ

సీఎంను కలిసిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండలానికి నూతనంగా ఎన్నికైన ఎంపీపీ సులోచన గుర్రప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు సీఎం చంద్రబాబు నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం అమరావతి లోని వెలుగుపూడి సచివాలయంలో నూతనంగా ఎన్నికైన ఎంపీపీ , వైస్ ఎంపీపీ లను సీఎం అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులను సమన్వయం చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సీఎం వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీ పరిధి లోని మిట్టపల్లి, తిమ్మస ముద్రం గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు రాజన్న, ఝాన్సీ అనా రోగ్యంతో మృతి చెందారు. శనివారం సమాచారం తెలుసు కున్న టిడిపి నేతలు వారి భౌతిక కాయలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, వెంకటరమణ, రామలింగారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, టీవీ రవి, శ్రీనివాసులు, మంజునాథ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య జఠిలం.. కానరాని పరిష్కారం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంది. అధికారులు ఈ సమస్యను పరిష్కరించలేకపోతున్నారు. మండలంలో ప్రధాన వాణిజ్య సముదాయాల్లో ఈ ప్రాంతం ఒకటి.. నిత్యం జనసంచారంతో రద్దీగా వుంటుంది. రైతులు, ప్రజలు తమ పనులు, అవసరాల నిమిత్తం ఇక్కడికి వస్తూ... పోతూ ఉంటారు. అధిక బరువు కలిగిన లారీలు పక్క రాష్ట్రం తమిళనాడులోని పల్లిపట్టుకు, ఆంధ్రకు తిరుగుతుంటాయి. ఈ సమస్య ఇటు పోలీసులకు, అటు రెవెన్యూ వారికి, స్థానిక సచివాలయ సిబ్బందికి తెలిసినా స్పందించడం లేదు.

ట్రాఫిక్ సమస్య జఠిలం.. కానరాని పరిష్కారం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం వుంది. మండలంలో ప్రధాన వాణిజ్య

పచ్చికాపల్లం రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలో చిక్కుకున్న వాహనాలు

సముదాయాల్లో ఈ ప్రాంతం ఒకటి. పక్క రాష్ట్రం పల్లిపట్టుకు జిల్లా కేంద్ర మైన చిత్తూరుకు, పక్క మండలం పెనుమూరుకు పచ్చికాపల్లం మీదుగా వెళ్లాలి. దీంతో వాహనాలు రాకపోకలతో, జనసంచారంతో నిత్యం రద్దీగా ఉంటుంది. దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల యజమానులు రోడ్డు స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు

పట్టించుకోని అధికారులు

సాగిస్తున్నారని స్థానికుల అభిప్రాయం. ఈ ఆక్రమాలను తొలగించడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని స్థానికుల వాదన. దీంతో ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోందని అధికారులు స్వయంగా చెబుతున్నారు. ఈ ఆక్రమణలు తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నోటీసులు అందిస్తాం..

రోడ్డును ఆక్రమించుకున్న వారి సమాచారాన్ని పై స్థాయి అధికారులకు నివేదిస్తాం.. యజమానులకు నోటీసులను అందిస్తాం.. పై స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ముందుకు వెళతాం..

- సాయి భవాని కార్యదర్శి , పచ్చికాపల్లం.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే థామస్

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండుటెండలను దృష్టిలో వుంచుకుని మండల కేంద్రం ఎస్ఆర్‌పురం, గంగమ్మ గుడి, పుల్లూరు క్రాస్‌లో పుల్లూరు సర్పంచ్ భవ్య పవన్ , మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, జనసేన అధ్యక్షుడు చిరంజీవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్ శనివారం ప్రారంభించారు. వేసవి ఎండ వేడిమిని దృష్టిలో వుంచుకుని ఈ ఏర్పాట్లు చేశామని తెలిపారు.

టిడిపి బ్యానర్లు, ఫ్లెక్సీల ఏర్పాటుతో కనుమరుగైన అంబేద్కర్ విగ్రహం

బ్యానర్ , ఫ్లెక్సీల ఏర్పాటు అంబేద్కర్ విగ్రహం కనుమరుగు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని దేవళంపేట వద్ద వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు టిడిపి నాయకుడు సతీష్ నాయుడు ఫ్లెక్సీలు, బ్యానర్లను కట్టారు. దీంతో అంబేద్కర్ విగ్రహం పూర్తిగా కనిపించ కుండా పోయింది..ఈ సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది.

చందన ప్రియను సన్మానిస్తున్న అధికారులు

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

ప్రజాశక్తి -సోమల:

సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి పశు వైద్యాధికారిణి చందన ప్రియ ఉగాది పురస్కారం అవార్డు పొందినందుకు చిత్తూరులో శనివారం సీఈవో ఏపీ ఎల్ డి ఏ డాక్టర్ శ్రీనివాస రావు, సంయుక్త సంచాలకులు డాక్టర్ ఆరిఫ్ లు ఘనంగా సన్మానించారు. ప్రపంచ పశు వైద్యుల దినోత్సవం సందర్భంగా చందన ప్రియను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేయ దూడల పెంపకంలో మెరుగైన ఫలితాలు సాధించినందుకు ఉగాది పురస్కారం అందుకోవడం ఎంతో గర్వకారణమని చందన ప్రియ మరిన్ని పురస్కారాలు అవార్డులు అందుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. సోమల పశు వైద్య సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

స్వచ్ఛాంధ్ర పైలెట్ ప్రాజెక్టుగా రాళ్లబూదుగూరు

ప్రజాశక్తి -శాంతిపురం : ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని శాంతీపురం మండలంలోని అన్ని గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటంలో భాగంగా శాంతిపురం మండలంలోని రాళ్లబూదుగూరు గ్రామ పంచాయతీని పైలెట్ట ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రభుత్వం ద్వారా ఎలక్ట్రికల్ ఆటోను చెత్తసేకరణకు కేటాయించామని ఎంపీడీవో తెలిపారు. దీని ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సంబంధిత పనులు త్వరగా పని పూర్తి చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. మొదట ఎలక్ట్రికల్ ఆటో సేవలను రాళ్లబూదుగూరు గ్రామ పంచాయతీలో వినియోగించి ఎలక్ట్రికల్ ఆటో ఉపయోగాలను, ఏవైనా మార్పులు చేయాల్సి వుంటే పై

పాలశుద్ధ వాహనాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

అధికారులకు తెలపాలన్నారు. దీని ద్వారా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలక్ట్రికల్ ఆటోలను సరఫ రా చేసి శాంతిపురం మండ లంలోని అన్ని గ్రామాలు పరిశుభ్రమైన గ్రామాలుగా మార్చతామని శాంతిపురం మండల ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి రవినాయక్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, స్థానిక సర్పంచు లక్ష్మీ మురుగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు ఆర్ ఎస్ మణి, జయరాజు, వాజిద్, గోపి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ సమస్యకు పరిష్కారం

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: ' బాధిత మహిళను పట్టించుకోరా?' అనే శీర్షికన ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి మండల ఏఈ ప్రసాద్ వెంటనే స్పందించారు. గంగి నాయన పల్లి పంచాయతీ పరిధిలోని కొత్త ఇండ్లు గ్రామానికి శనివారం చేరుకుని తన సిబ్బందితో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను చెక్ చేయగా విద్యుత్ వైర్లు ట్రాన్స్‌ఫార్మర్‌లో మల్టింగ్ కావడంతో ఎర్త్ వైర్ లేకపోవడంతో గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురవు తున్నారని వారు గుర్తించారు. వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మ తులకు గురైందని ఏఈ ప్రసా ద్

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చుతున్న విద్యుత్ సిబ్బంది

ఉన్నతా ధికారు లతో మాట్లాడి వెంట నే నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. గ్రామం లో విద్యుత్ షాక్ సమస్య కు పరిష్కారం లభిం చడంతో ఏఈ ప్రసాద్‌కు కొత్తఇండ్లు గ్రామస్తులు కృతజ్ఞత లు తెలిపారు.

ఉగ్రదాడి అత్యంత దారుణం

కుప్పం రూరల్ : కాశ్మీరులో ఉగ్రదాడికి నిరసనగా కుప్పం మండలం చందం పంచాయతీ పరిధిలో ప్రజలు స్వచ్ఛందంగా శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా చందం, చందం హరిజనవాడ, కొత్తఇండ్లు గ్రామాలకు చెందిన ప్రజలు యువత నల్ల బ్యాడ్జీలు ధరించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిరసిస్తూ పంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులతో మానవహారాన్ని నిర్వహించి, ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి శాంతి కలగాలని కోరుకుంటూ మౌనం పాటించారు.

పలమనేరు: పలమనేరు పట్టణంలో శనివారం సాయంత్రం హిందూ, ముస్లిం , క్రిస్టియన్ ప్రజలు సమైక్యంగా, జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ నినాదాలు చేపడుతూ పలమనేరు టవర్ క్లాక్ వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రజా సంఘాలు కలిసి భారీ మానవహారం ఏర్పాటు చేసి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. .

పలమనేరు: ఉగ్రవాద దాడిలో మరణించిన మృతులకు శాంతి కలగాలని కోరుతూ పలమనేరు సిపిఎం ఆధ్వర్యంలో పలమనేరు టవర్ క్లాక్ వద్ద శనివారం కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేస్తూ ఘనంగా నివాళ లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకుడు గిరిధర్, గిరిధర్‌తో పాటు సిపిఎం నాయకులు రాజా, జయంతి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన భారతీయులకు గంగాధర నెల్లూరు మండలం లక్ష్మిరెడ్డిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్ శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో టిడిపి నాయకులతో కలిసి ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ

పలమనేరులో

సందర్భంగా ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ యాత్రికులపై విచక్షణ రహితంగా తుపాకీతో కాల్చి చంపడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, టిడిపిమండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్, మాజీ సర్పంచ్ పుష్పరాజ్, నేతలు జ్యోతి, వెంకటేష్, రమేష్ , ఇందిరమ్మ, ఆర్యుగం, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ చిత్తూరు మాజీ సైనిక సంఘ అధ్యక్షులు, కార్యదర్శి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. మృతులకు శాంతి కలగాలని హాజరైన ప్రతి ఒక్కరూ మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కెవి రాఘవులు, జిల్లా అధ్యక్షులు పలని, కార్యదర్శి సురేంద్రబాబు, కార్యవర్గ సభ్యులు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్ డాక్టర్లపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:

తన కుమార్తె మృతికి అపోలో వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ శనివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో శ్రీ దుర్గ తండ్రి మాజీ టౌన్ బ్యాంక్ ఛైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు పి షణ్ముగం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ ప్రమాదంలోతలలో తీవ్రమైన గాయం వల్లే శ్రీ దుర్గ మరణించిందని పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైంద

టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

న్నారు. ఈ మేరకు పోస్టుమార్టం నివేదికను ఇచ్చిన ప్రభుత్వ డాక్టర్లు అన్ని బాగుందని, ఇంటికి వెళ్లవచ్చని పరిశీలిం చకుండా పంపారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. చిత్తూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం హ్యూమన్ రైట్స్ ప్రతినిధులతో కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అలవాట్లలో అప్రమత్తతే... విజయ సోపానం..

- వ్యసనాలకు బానిస కాకూడదు
- ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఎన్‌బి సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి వెదురుకుప్పం:

ఒక వ్యక్తి శారీరక ఆరోగ్యం పొందాలనుకుంటే వారు మద్యం, ధూమపానం, జంక్ ఫుడ్ లకు కచ్చితంగా దూరంగా ఉండాలి. తన జీవితంలో విజయవంతం కావాలంటే పది చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. చెడు అలవాట్లు ఒక వ్యక్తి వృత్తి పరమైన జీవితంలో ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటాయని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ లక్షణాలు సరిదిద్దుకుని ముందుకు సాగితే విజయం సొంతం అవుతుందని ఇదే విజయ సోపానం అని వివరిస్తున్నారు.

క్రమశిక్షణ లోపం..

లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణ చాలా అవసరం. ప్రయత్నాలలో స్థిరత్వం, ప్రణాళికలను అనుసరించడానికి క్రమశిక్షణ ముఖ్యం. లేకపోతే ఒక వ్యక్తి ఎప్పటికీ లక్ష్యాలు సాధించకుండా వున్న స్థాయికే పరిమితమవుతారు.

పనులు వాయిదా వేయడం

పనులు వాయిదా వేసుకోవడం వల్ల పని, దాని ఫలితం రెండు ఆలస్యం అవుతాయి. తర్వాత చూసుకుందాంలే అనే అలవాటు మానుకోవాలి. ఇప్పుడే చేసేద్దాం అని అనే అలవాటు అలవర్చుకోవాలి. ఇది ప్రజలకు తమ పనుల్లో సవాళ్లను వెంటనే పరిష్కరించకుండా నిరోధిస్తుంది. విజయం వైపు పడే అడుగులు ఉన్నత స్థితికి తీసుకెళతాయి.

ఓటమి భయం

తప్పులు చేస్తామనే భయం ఒక వ్యక్తిని అభివృద్ధి వైపు వెళ్లనీయకుండా స్తంబింపచేస్తుంది. శ్రమ తీసుకోకుండా, లేదా అవకాశాలను చేజిక్కించుకోకుండా నిరోధిస్తుంది. వైఫల్యానికి భయపడే వ్యక్తులు పనిచేయరు. పైకి ఎదగలేరు.. వారు ఓటమి నుంచి నేర్చుకునే అనుభవాన్ని కోల్పోతారు.

సెల్ఫ్ డౌట్

ప్రతి కూల ఆలోచనలు, ఆత్మవిశ్వాసం లేకపోవడం మన సామర్థ్యాల గురించి నిరంతరం సందేహాలకు గురి కావడం, అవతలి వారే మనకన్నా అన్నింట్లో గొప్పగా ఉన్నారని భావించడం వంటి లక్షణాలు సైతం మంచి అవకాశాలు కోల్పోవడానికి దారి తీస్తాయి.

పరధ్యానాలు

సోషల్ మీడియాను అధికంగా ఉపయోగించడం లేదా అనవసరమైన వ్యసనాలు ఒక వ్యక్తిని ముఖ్యమైన లక్ష్యాల నుండి దూరం చేస్తాయి. ఇది ప్రొటెక్టివిటీని తగ్గిస్తుంది. ఆ వ్యక్తి జీవితంలో అభివృద్ధిని అడ్డుకుంటుంది.

లక్ష్యాల్లో స్పష్టత లోపం

స్పష్టమైన నిర్దిష్ట లక్ష్యాలు లేకుంటే విజయానికి దిశమార్గం స్పష్టంగా ఉండదు. ఇది అస్పష్టమైన లక్ష్యం గందరగోళానికి వృథా ప్రయత్నానికి దారి తీస్తుంది. ఇది ఇంకా కొనసాగితే అర్థవంతమైన ఫలితాలను సాధించడం చాలా కష్టం.

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం

మనిషికి తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం, వ్యయం చేయకపోవడం వంటి చెడు ఆరోగ్యాల అలవాట్లు శారీరక, మానసిక శక్తి స్థాయిలను తగ్గిస్తాయి. ఇవి ఒక్క వ్యక్తి పనితీరును బాగా ప్రభావితం చేస్తాయి.

బాధ్యతల నుంచి తప్పించుకోవడం

బాధ్యత తీసుకోకుండా ఉండే వ్యక్తులు తమ లక్ష్యాలను ఎప్పటికీ సాధించలేరు. సవాళ్లను అధిగమించడానికి, వ్యూహాలను అనుసరించడానికి వ్యక్తిగత బాధ్యత చాలా ముఖ్యమైంది.

కొత్తదనం లేకపోవడం

ఒక వ్యక్తి సంప్రదాయ బద్ధంగా ఉంటూ మారుతున్న కాలానికి అనుగుణంగా తనను తాను లక్ష్యాలను సాధించలేడు. మీరు కొత్త సాంకేతిక పరిజ్ఞానం, కొత్త వ్యూహాలు మొదలైనవి నేర్చుకోవాలి. వాటిని ఉపయోగించాలి.

తగినంత విశ్రాంతి లేకపోవడం..

ఇప్పుడు ఉత్తమ లక్ష్యాల వైపు పరిగెడుతూ విశ్రాంతి తీసుకోని వ్యక్తులు తమ లక్ష్యాలను సాధించడంలో కొత్తతనాన్ని కోల్పోతారు. లక్ష్యాల సాధించడంలో ఆలస్యం చేస్తారు. ఈ పది అలవాట్లను మార్చుకొని ముందుకు వెళితే విజయం సాధించడం ఖాయమని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు సుధాకర్ రెడ్డి అంటున్నారు.

..

క్రైం న్యూస్

వివాహిత ఆత్మహత్య

ఆత్మహత్యకు పాల్పడ్డ పవిత్ర పట్రా

ప్రజాశక్తి -శాంతిపురం : మండల కేంద్రంలోని శివాలయం వీధిలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, రాళ్ల బుదుగురు పోలీసులు కథనం మేరకు.. శాంతిపురం మండలం గుంజార్లపల్లి పంచాయతీకి చెందిన టి కొత్తూరు గ్రామంలో వున్న వాసుదేవ కుమారుడు సుబ్రహ్మణ్యం రెండు నెలల క్రితం ఒరిస్సాకి చెందిన పవిత్ర పట్రా (26) ను వివాహం చేసుకున్నాడు. టీ కొత్తూరు గ్రామంలో అత్తా కోడలుకు పొసగకపోవడంతో మండల కేంద్రంలోని శివాలయం వీధిలో ఉన్న ఓ ఇంటిలో కాపురం పెట్టాడు. సుబ్రహ్మణ్యం వృత్తిరీత్యా డ్రైవరు కావడంతో శుక్రవారం ఉదయం పనికి వెళ్లాడు. రాత్రి పదిన్నర గంటల సమయంలో ఇంటికి వచ్చి తలుపుతట్టాడు. పవిత్ర పట్రా ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో పోలీసులకు స్థానికులకు సమాచారం అందించాడు. పోలీసుల సమక్షంలో తలుపులను పగలగొట్టి చూడగా పవిత్రపట్రా ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. ఈ మేరకు రాళ్లబుదురు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలం లోని మారేపల్లి ప్రాజెక్ట్ సమీపంలో ఓ వ్యక్తి శనివారం ఆత్మహత్య చేసుకున్నాడని వెదురు కుప్పం పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు.. మృతుడి వయస్సు 35- 40 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఎత్తు 5 అడుగుల ఐదు అంగుళాలు వున్నా డన్నారు. మరే పల్లి గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతం లో చెట్టుకు తన పింక్ కలర్ షర్ట్ తో ఉరి వేసుకొని చనిపోయాడని తెలిపారు. మృతుడు ఎడమ చేతిపై తులసి తెలుగులో ఒక పచ్చబొట్టు, షిల్లా అని ఇంగ్లీష్ లో ఒక పచ్చబొట్టు వుందన్నారు. మృతుడి పూర్తి వివరాలు తెలిస్తే వెదురుకుప్పం పోలీసు స్టేషన్ వెంకట సుబ్బయ్య 9440900691, 91548 77593 నెంబర్లకు ఫోను ద్వారా తెలపాలని పోలీసులు సూచించారు.

హైవేపై ట్రక్ బోల్తా తప్పిన ప్రమాదం

హైవేపై బోల్తాపడిన టమాటా ట్రక్

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు పీలేరు ప్రధాన రహదారి పై చెరుకు వారి పల్లి వద్ద శనివారం ఉదయం టమాట కాయల లోడ్ తో వెళ్తున్న బొలెరో వాహనం అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది. వాహనంలో వెళ్తున్న డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. టమాటాలు రోడ్డు పైన చెల్లాచెదురుగా పడి నష్టం వాటిల్లింది. కల్లూరు ప